TELANGANA CAPITAL

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com

హైదరాబాద్ సంపుటి : 1 సంచిక: 101 శనివారం, ఆగస్టు 10, 2024 కంప్లిమెంటరీ కాపీ పేజీలు : 4


ఢిల్లీ మద్యం కేసులో సిసోడియాకు...

## సుప్రీంకోర్టులో ఊరట




ఢిల్లీ: ఆప్ నేత మనీశ్ సిసోడియాకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఢిల్లీ మద్యం కేసులో సిసోడియాకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. షరుతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. సిసోడియా పాస్ పోర్టును సరెండర్ చేయడంతో పాటు దేశం విడిచి వెళ్లొద్దని కోర్టు తెలిపింది. సిసోడియాకు వ్యతిరేకంగా ఎలాంటి ఆధారాలు లేవని సుప్రీంకోర్టు తీర్పు వెల్లడించింది. ఏ నిందితుడిని కాలపరిమితి లేకుండా జైలులో ఉంచలేరని ధర్మాసనం పేర్కొంది. విచారణలో పురోగతి లేకపోతే పరిమితి దాటక జైలులో ఉంచలేరని, జైలులో ఉంచాలనుకుంటే ఆ వ్యక్తి హక్కులు హరించడమేనని సుప్రీంకోర్టు ధర్మాసనం తెలిపింది. బెయిల్ అప్లికేషన్ పెట్టడం, బెయిల్ పొందడం వారి హక్కు అని స్పష్టం చేసింది. సిసోడియాకు బెయిల్ ఇవ్వొద్దన్న దర్యాప్తు సంస్థల వాదనలను తోసిపుచ్చింది. ట్రయల్ వేగంగా జరిగేందుకు సిసోడియా సహకరించాలని సుప్రీ ఆదేశాలు జారీ చేసింది.

## ఆనంద భాష్పాలు కార్చిన ఆతిషి



న్యూఢిల్లీ: ఢిల్లీ ఎక్సైజ్ పాలిసీ స్కామ్ కేసుకు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులలో మాజీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దాంతో సంతోషం పట్టలేక ఆమ్ ఆద్మీ పార్టీ కి చెందిన మంత్రి ఆతిషి కన్నీళ్లు పెట్టుకుంది. "ఢిల్లీ విద్యా విప్లవం' తీసుకొచ్చిన మనీశ్ సిసోడియాకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడం ఓ విజయం" అన్నారు.

## పార్లమెంటు ఉభయ సభలు నిరవధికంగా వాయిదా



న్యూఢిల్లీ: 18వ లోక్ సభ సమావేశాలు 22 జూన్ నుంచి 9 ఆగస్టు 2024 వరకు జరిగాయిని లోక్ సభ స్పీకర్ ఓమ్ బిర్లా అన్నారు. దాదాపు 115 గంటలపాటు కార్యకలాపాలు (ప్రొసీడింగ్స్) కొనసాగాయన్నారు. బడ్జెట్ ను జూన్ 23న ప్రవేశపెట్టగా, ఫైనాన్స్ బిల్ పై చర్చ జరిగిందన్నారు. కాగా స్పీకర్ నేడు లోక్ సభను నిరవధికంగా వాయిదా వేశారు. న్యూఢిల్లీలో గురువారం పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా భారత రెజ్లర్ వినేశ్ ఫొగట్ పారిస్ ఒలింపిక్స్ 2024 నుంచి అనర్హత వేటు వేయడంపై ప్రతిపక్ష ఎంపీలు సభలో గందరగోళం సృష్టించడంతో రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్ ఖర్ తన కుర్చీని విడిచిపెట్టారు. తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) ఎంపి డెరెక్ ఓబ్రెయిన్ ప్రవర్తించిన తీరును జగదీప్ ధన్ ఖర్ ఖండించారు. కాగా గందరగోళం మధ్య రాజ్యసభ కూడా నేడు నిరవధికంగా వాయిదా పడింది.

## ఆగస్టు 15న రైతులను రుణ విముక్తి చేస్తాం



**ఖమ్మం:** కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని రాష్ట్ర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత 2 లక్షల రైతుల రుణ మాఫీ చేస్తాం అని హామీ ఇచ్చామని.. చేసి చూపిస్తున్నామని తెలిపారు. జూలై 15 న జీవో ఇచ్చామని.. 18 జూలైన ఒక లక్ష రూపాయల రుషమాఫీ 6,983 కోట్లు విడుదల చేశామని తెలిపారు. రెండవ సారీ రూ.6190.02 కోట్లతో జూలై మాసంలో మళ్ళీ విడుదల చేశామన్నారు. లక్షన్నర వరకు రుణం ఉన్న వాళ్ళందరికి నేరుగా 12289 కోట్లు 16.29 లక్షల కుటుంబాలకు నిధులు విడుదల చేశామని తెలిపారు. రెండు లక్షల వరకు ఆగష్టు 15లోపు చేస్తామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో నిబద్ధతతో పని చేస్తున్నామన్నారు. ఆగస్ట్ 15లోపు రుణాలు వైరాలో భారీ రైతు బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రివర్గం, ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున పాల్గొంటారన్నారు. వైరా నుంచి ఆగష్టు 15న రాష్ట్రంలో రైతులకు రుణ విముక్తి చేస్తామని స్పష్టం చేశారు. రైతుల రుణమాఫీ చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చాలెంజ్ చేశారని.... కాంగ్రెస్ ఇచ్చిన మాటను నిలబెట్టడం కోసం వైరా సభలో రైతులు పండుగ లాగా పాల్గొని మన రైతాంగ సోదరులు మంచి సందేశం ఇచ్చేలా సభ జరుపుతామన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో రుణ మాఫీ ఒక్కటే కాదు... రైతు భీమాకి సంబంధించి ఒక వెయ్యి , 500 కోట్లు రైతుల తరుపున ప్రభుత్వం కడుతుందన్నారు. క్రాఫ్ట్ ఇన్సూరెన్స్ కూడా చేస్తున్నామన్నారు. రైతులు కట్టాల్సిన రూ. 1,350 కోట్లు కడుతున్నామని వెల్లడించారు. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ. 72 వేల కోట్లు కేటాయించామన్నారు. పండే ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఉద్యానవన పంటలు, డ్రిప్, సింప్లన్‌కు ఆధునీకరణకు నిధులు మంజూరు చేశామన్నారు. రూ. 1,450 కోట్లతో పూర్తి చేసే రాజీవ్, ఇందిరా సాగర్ ప్రాజెక్టులను రీ డిజైన్ చేసి సీతారామ పేరు పెట్టి కేసీఆర్ ప్రభుత్వం రూ. 23 వేల కోట్లుకు పెంచి దోపిడీ చేసిందని ఆరోపించారు.

కవితకూ బెయిల్ రావచ్చు...

## కెటిఆర్ ఆశాభావం

హైదరాబాద్ : ఎమ్మెల్సీ కవిత కు నెక్స్ వీక్ బెయిల్ వస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చిట్ చాట్ లో తెలిపారు. కవిత కు హెల్త్ సిక్ అయ్యిందని అన్నారు. కవిత ఇప్పటి వరకు పదకొండు కేజీ ల బరువు తగ్గిందని అన్నారు. కవిత బెయిల్ ప్రాసెస్ జరుగుతుందని.. నెక్స్ వీక్ బెయిల్ వస్తుందన్నారు. ఇప్పటికే ఈ కేసులో ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాకు బెయిల్ వచ్చిన నేపథ్యంలో ఆయన నేడు మీడియాతో చిట్ ఛాట్ గా మాట్లాడుతూ ఈ వ్యాఖ్యాలు చేశారు. కాగా, కవితకు బీజేపీ బెయిల్ ఇప్పిస్తుందనే కథనాలపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కవితకు బీజేపీ ఎందుకు బెయిల్ ఇప్పిస్తుంది? అని మండిపడ్డారు. ఇలాంటి వార్తలు రాసిన వారిపై లీగల్ నోటీసు పంపిస్తామన్నారు. బేస్ లెస్ వార్తలు వేస్తున్నారని మండిప్డడారు. యూ ట్యూబ్ లో కూడా రాకుండా సస్పెండ్ చేయిస్తామన్నారు.



అడోబ్ ప్రతినిధులతో....

## రేవంత్ భేటి

**కాలిఫోర్నియా :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనలో బిజీబిజీగా గడుపుతున్నారు. పలు కంపెనీల ప్రతినిధులతో చర్చలు జరిపి.. రాష్ట్రానికి వచ్చి పెట్టుబడులు పెట్టాలన్నారు. రాష్ట్రానికి వస్తే తగిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పి రాయితీలు ఇస్తున్నారు.



సీఎంతో పాటు మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులు అమెరికా పర్యటనలో ఉన్నారు. ఈ సందర్భంగా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రఖ్యాత అడోబ్ సిస్టమ్స్ సీఈవో శంతను నారాయణ్‌తో భేటీ అయ్యారు. ఫ్యూచర్ స్టేట్ తెలంగాణకు పెట్టుబడులు లక్ష్యంగా అమెరికాలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి.. ప్రస్తుతం కాలిఫోర్నియాలోని పలువురు గ్లోబల్ బిజినెస్ లీడర్లతో సమావేశాలు, చర్చలు జరుపుతున్నారు. అడోబ్ సీఈవోతో సమావేశంలో సీఎంతో పాటు పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం తలపెట్టిన హైదరాబాద్ 4.0 ఫ్యూచర్ సిటీ నిర్మాణం, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ ఏర్పాటు ప్రణాళికలపై శంతను నారాయణ్ ఆసక్తి కనబరిచారు. రాష్ట్రంలో చేపట్టే ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం పంచుకునేందుకు అంగీకరించారు. టెక్ విజనరీ శంతను నారాయణ్‌ను కలుసుకోవటం ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

హైదరాబాద్‌లో...

## ఛార్లెస్ స్వాబ్

హైదరాబాద్‌లో ఛార్లెస్ స్వాబ్ కొత్తగా టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి ఆ కంపెనీ ప్రతినిధులు సిఎం రేవంత్‌రెడ్డితో గురువా రం చర్చలు జరిపారు. ఫైనాన్షియల్ సర్వీసెస్‌లో ప్రపంచంలో పేరొందిన చార్లెస్ స్వాబ్ కంపెనీ హైదరాబాద్‌లో టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించింది. ఈనెల 3వ తేదీ నుంచి పెట్టుబడుల సమీకరణ లక్ష్యంగా అమెరికాలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం వివిధ సంస్థల ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలతో సంప్రదింపులు జరుపుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు పలు ప్రముఖ సంస్థలు ఆసక్తి చూపిస్తున్నాయి. తాజాగా ఫైనాన్షియల్ సర్వీసెస్‌లో ప్రపంచంలో పేరొందిన చార్లెస్ స్వాబ్ కం పెనీ హైదరాబాద్‌లో




టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. భారత్‌లోనే ఈ కంపెనీ నెలకొల్పే మొదటి సెంటర్ ఇదే కావటం విశేషం. అమెరికా పర్యటనలో భా గంగా డల్లాస్ బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబులతో చార్లెస్ స్వాబ్ కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు డెన్నిస్ హెూవార్డ్, రామ బొక్కా సారథ్యంలో ప్రతినిధులు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా టెక్నాలజీ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుపై కీలక నిర్ణయాన్ని వెల్లడించారు. హైదరాబాద్‌లో ఈ కేంద్రం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందని ఈ సందర్భంగా వారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కంపెనీ కార్యకలాపాలను వేగవం తం చేసేందుకు అవసరమైన మార్గదర్శనం చేస్తామని వారు చెప్పారు. తమ కంపెనీ విస్తరణకు రా ష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతుకు కంపెనీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

# వేములవాడ పట్టణాన్ని మరింత అభివృద్ధి కి కృషి చేస్తా: ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**- పట్టణంలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ - హాజరైన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**





తెలంగాణ క్యాపిటల్ న్యూస్ వేములవాడ: వేములవాడ పట్టణాన్ని మరింత అభివృద్ధి చెందేలా కృషి చేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వీటిడీఏ ( వేములవాడ టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ) నిధులు రూ. 30 లక్షలతో రాజరాజేశ్వర స్వామి దేవాలయం సమీపంలోని అంబేద్కర్ చౌరస్తా నూతనంగా తీర్చిదిద్దే పనులకు, వేములవాడ లోని మురుగు నీరు రాజన్న ఆలయ గుడి చెరువులో కలవకుండా వేములవాడ మున్సిపల్ నిధులు రూ. 3 కోట్లతో నిర్మాణానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, మున్సిపల్ ఛైర్పర్సన్ రామతీర్థపు మాధవి తో కలిసి భూమి పూజ చేశారు.
అనంతరం వీటిడీఏ నిధులు రూ.2 కోట్లతో వేములవాడ ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఎకరం విస్తీర్ణంలో పార్క్, ఈ సందర్భంగా పార్క్ లో ఏర్పాటు చేసిన ఫౌంటెన్ ను నిర్మించగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రాజన్న ఆలయ సమీపంలో ఉన్న అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటు ఒక ఫౌంటెన్ ఏర్పాటు చేసి ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా ఒక మినీ పార్కు లాగా ఏర్పాటు చేస్తామని వివరించారు. గుడి చెరువులో కలుస్తున్న మురుగునీరు పట్టణ అవతలి వైపు నుండి తీసుకుపోవడానికి రూ.మూడు కోట్లతో నేడు భూమి పూజ చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.

**రాజన్న ఆలయానికి 50 కోట్ల నిధులు**

మొదటి ప్రాధాన్యతలో ఆలయ విస్తరణ చేపడతామని, ఇటీవలే రాజన్న ఆలయానికి 50 కోట్ల నిధులను కేటాయించామని చెప్పారు. రాజన్న ఆలయ అభివృద్ధిపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించాం. వీలైనంత త్వరలో పనులు ప్రారంభిస్తామని ప్రకటించారు. గతంలో నేను శృంగేరి పీఠంని దర్శించుకున్న సమయాన రాజన్న ఆలయ అభివృద్ధిపై వారితో చర్చించానని గుర్తు చేశారు.
ఈ సందర్భంగా పార్క్ లో ఏర్పాటు చేసిన ఆట బొమ్మలు, పరికరాలు ప్రభుత్వ విప్, కలెక్టర్ అందరితో కలిసి పరిశీలించారు. పార్క్ ఆవరణలో ఆధునిక టెక్నాలజీతో టాయిలెట్స్ పురుషులు, మహిళల కోసం రెండు వేరువేరుగా నిర్మించాలని, దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, స్నాక్స్ కోసం స్టాల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్ సూచించారు. పట్టణంలోని చిన్నారులకు మార్నింగ్, ఈవినింగ్ వాకర్స్ కు ఎంత ఉపయోగపడు తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్ రావు, కమిషనర్ అన్వేష్, వీటీడీఏ సెక్రటరీ అన్సారీ, తహసిల్దార్ అర్బన్ మహేష్ కుమార్, ఎంపీడీఓ రాజీవ్ మల్హోత్రా, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

**- ముగిసిన విద్యా, వైజ్ఞానిక శిక్షణ తరగతులు - ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగారపు రజినీకాంత్**




తెలంగాణ క్యాపిటల్ న్యూస్ సిరిసిల్ల: భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 8,9 తేదీలలో నిర్వహించిన జిల్లా విద్యా వైజ్ఞానికా శిక్షణా తరగతులు ఘనంగా ముగిశాయి.రెండు రోజులపాటు జరిగిన విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులకు జిల్లా వ్యాప్తంగా 100 మంది ప్రతినిధులు వివిధ మండలాల నుంచి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శనిగరపు రజనీకాంత్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నాయని ఈ శిక్షణ తరగతుల ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న విధానాలపై విద్యార్థులు ఏ విధంగా ముందుకు వెళ్లి భవిష్యత్తులో విద్యా రంగాన్ని పరిరక్షించుకోవాలో తెలియజేశారు. వెంటనే విద్యారంగానికి తగిన నిధులు కేటాయించాలని పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని,సంక్షేమ హాస్టలకు మేస్ కాస్మోటిక్ చార్జీలు పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచి పెండింగ్లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని,అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలు, కేజీబీవీలకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు.ఈ జిల్లాలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో ఎస్ఎఫ్ఐ పరిశీలించి భవిష్యత్తులో పోరాట రూపంలో సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తుందని వెంటనే విద్యారంగా సమస్యలు పరిష్కరించకపోతే తీవ్ర ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మంద అనిల్, జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ ఉపాధ్యక్షులుకుర్ర రాకేష్, నాయకులు సాయి భరత్, శివ, ప్రభాస్, రవితేజ,హేమంత్, యశ్వంత్, మదన్ వాసవి, అక్షయ, అశ్విని, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో నిరసన కార్యక్రమంలో పాల్గొన్నా జిల్లా నాయకులు




తెలంగాణ క్యాపిటల్ న్యూస్ సిరిసిల్ల: సుప్రీంకోర్టు ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ తీర్పుకు వ్యతిరేకంగా న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ శుక్రవారం రోజున జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ మరియు జాతీయ మాల మహానాడు కార్యదర్శి బైరి రమేష్ నాయకులు మేడిఅంజయ్య, వెన్న రాజు మరియు రాజన్న సిరిసిల్ల నుండి రాష్ట్ర ఉపాధ్యక్షులు నాలుక సత్యం, రాజన్న సిరిసిల్ల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంటు నీరటి శ్రీనివాస్,కార్యదర్శి బండ చంద్రశేఖర్ రాజ్, జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల కమలాకర్, చందుర్తి గ్రామ అధ్యక్షులు మేడికాల తిరుపతి, ఉపాధ్యక్షులు రాగుల సుబ్రహ్మణ్యం, కార్యదర్శి బత్తుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ మాట్లాడుతూ ఎస్సీ కులాల విభజన విధానం దళిత జాతుల విచ్ఛిన్నం చేసి వారి రాజకీయ ప్రయోజనం కోసం తప్ప సుప్రీంకోర్టు గతంలో ఏబిసిడి వర్గీకరణ కొట్టి వేసినప్పటికిని తిరిగి బిజెపి ప్రభుత్వం సుప్రీంకోర్టు ద్వారా రాజ్యాంగానికి వ్యతిరేకంగా తీర్పును వెలువరించడం ఇది రాజ్యాంగానికి వ్యతిరేకంగానే తాము భావిస్తున్నట్లు దీనిపై ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తూనే ఎస్సీ కులాలను సమీకరించి ఉద్యమిస్తా మనీ తెలిపారు.

# గుండ్లపల్లిలో నిర్మిస్తున్న రోడ్డు పనులు ఆపాలి



తెలంగాణ క్యాపిటల్ న్యూస్, గన్నేరువరం: మండలంలోని గుండ్లపల్లి గ్రామంలోని రంగాపురం కుంట మీదుగా స్మశాన వాటికకు నూతనంగా నిర్మిస్తున్నటువంటి రోడ్డు పనులు ఆపాలని ఎంపీడీవో, ఎమ్మార్వో లకు స్థానిక సిపిఐ నాయకులు శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నూతనంగా జెసిబి సహాయంతో రహదారిని నిర్మిస్తున్నారని ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా రైతుల వారి పొలాల మధ్యలో నుండి వెళ్ళడం చాల బాధాకరమని ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులతో మాట్లాడి రహదారి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతులు వేసుకున్న పంట మక్కా, పత్తి , వరి పొలలకు హానికలగకుండా చర్య తీసుకుని రోడ్డు వేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కాంతాల అంజిరెడ్డి, సహాయ కార్యదర్శి చోక్కల్ల శ్రీశైలం, కోశాధికారి గర్షకుర్తి శ్రీనివాస్, మండల యువజన నాయకులు మొలుగురి ఆంజనేయులు, మండల నాయకులు బోయని మల్లయ్య, కూన మల్లయ్య, రైతులు కురుమెల్లి కొమురయ్య, పంబాల అంజయ్య తది తరులు పాల్గొన్నారు.

# ఆలయాల పునర్నిర్మాణాలకి ప్రత్యేక పూజలు



తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు: గత కొద్ది రోజుల నుండి రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలో పోచమ్మ,నల్ల పోచమ్మ, హనుమాన్ ఆలయాలు పునర్నిర్మాణం చేయాలని గ్రామస్తులు తీర్మానం చేసుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం పునర్నిర్మాణంలో భాగంగా రోటి గూడెం మౌన స్వామి ఆధ్వర్యంలో ఆలయాల నిర్మాణాల కొరకు ముగ్గు పోసి, పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. ఈకార్యక్రమంలో నేచర్ యూత్ క్లబ్ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, యువకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా నాగుల చవితి వేడుకలు

**- పుట్టలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్న మహిళలు**



తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు: నాగుల చవితిని పురస్కరించుకొని రామడుగు మండలంలోని పలు గ్రామాలలో నాగుల చవితిని మహిళా మణులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయాన్నే ఆయా గ్రామాలలోని పుట్ట వద్దకు చేరుకొని పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే శ్రావణమాసంలో శుక్రవారం నాగుల చవితి రావడం ఎంతో ప్రాముఖ్యమైన రోజు కావడంతో మండలంలోని పలు దేవాలయాల్లో భక్తులు కిటకిటలాడారు.


# కాలుష్య రహిత వాహనాలను వినియోగించాలి




తెలంగాణా క్యాపిటల్ న్యూస్ ఇల్లంతకుంట: మండల కేంద్రంలో ఏ డి ఎం ఎస్ ఈ బైక్స్ షోరూం శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బ్యాటరీ బైక్ ల వినియోగం ఎక్కువగా ఉందని ,పెట్రోల్, డీజిల్ వాహనాలతో కాలుష్యం సంభవిస్తుందని, ఈ బైక్స్ ద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చని ఆయన తెలిపారు. వినియోగదారులు ఎక్కువ శాతం కాలుష్య నివారణ ఉన్న ఈ బైక్స్ ను వాడితే మానవ మనుగడకు ఎంతగానోదోహదపడుతుందన్నారు. ఈ బైక్స్ షోరూం ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో షోరూం నిర్వాహకులు ,మండల ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువజన సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన ప్రత్యేక అధికారి

**- ముగిసిన పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం**



తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు: పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం చివరి రోజులో భాగంగా రామడుగు మండల ప్రత్యేక అధికారి అయిన అనిల్ ప్రకాష్ కిరణ్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో హరితహారం కార్యక్రమాన్ని పురస్కరించుకొని విద్యార్థులతో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మొక్కలు ఎందుకు నాటాలో అవి భావితరాలకు ఏ విధంగా ఉపయోగపడతాయో అనే దానిపై విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వరి,పాఠశాల ప్రిన్సిపల్ వనజ, ఏపీవో రాధా, తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

శనివారం, ఆగస్టు 10, 2024

# మార్కెట్లను ముంచెత్తుతున్న మాంద్యం భయం...

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాలతో ముగుస్తున్నాయి. ట్రేడింగ్ ప్రారంభం నుంచే భారీ నష్టాలతో మొదలైంది. 2400 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ 2600 పాయింట్ల వరకు నష్టాలను చూసింది. ఇక నిఫ్టీ సైతం ట్రేడింగ్ ప్రారంభం నుంచే నష్టాలు చూసింది. చివర్లో కోలుకుని 24,000కి పైన ముగిసినప్పటికీ మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో 729 పాయింట్ల నష్టంలో 23,983 వద్ద ట్రేడ్ అయింది. గత వారం 25 వేల మార్కును తాకి రికార్డు సృష్టించిన నిఫ్టీ వారం చివర్లో మాత్రం అమ్మకాల తాకిడిని ఎదుర్కొంది. ప్రస్తుతం అంతర్జాతీయంగా వస్తోన్న ప్రతికూల సంకేతాలతో దేశీయ మార్కెట్లూ నష్టాలు చవిచూశాయి. అమెరికా విడుదల చేసిన జులై నెల జాబ్స్ డేటాలో అంచనాల కంటే ఉద్యోగాల కల్పన తగ్గిపోయినట్లు తేలింది. నిరుద్యోగ రేటు మూడేళ్ల గరిష్ఠానికి చేరింది. దీంతో ఆ దేశంలో మాంద్యం భయం మొదలైంది. దీంతో అక్కడి మార్కెట్లు నష్టాలు ఎదుర్కొంటున్నాయి. దీంతోపాటు మిడిల్ ఈస్ట్‌లో జియోపాలిటిక్స్ ప్రమాదకరంగా మారాయి. ఈ భయాలన్నీ ప్రస్తుతం ఆసియా మార్కెట్లను దెబ్బతీస్తున్నాయి. జపాన్ నిక్కీ 225 ఇండెక్స్ ఏకంగా 13 శాతం క్రాష్ అయి ఏడు నెలల కనిష్ఠానికి పడిపోయింది. 2011 అంతర్జాతీయ ఆర్థిక సంక్షోభం తర్వాత జపాన్ నిక్కీ ఇంత పెద్ద మొత్తంలో నష్టాలను చూడడం మళ్లీ ఇప్పుడే. తైవాన్‌లోని ప్రధాన స్టాక్ సూచీ కూడా 7.7 శాతం నష్టపోయింది. చిప్ దిగ్గజం టీఎస్ఎంసీ షేర్లు 8.4 శాతం పడిపోయాయి. దక్షిణ కొరియా కోస్పి ఇండెక్స్ 6.6 శాతం పడింది. శాంసంగ్‌తో పాటు చిప్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీలు నష్టాలు పాలయ్యాయి. క్రిప్టోకరెన్సీలు కూడా నష్టాలను ఎదుర్కొన్నాయి. ఒక బిట్ కాయిన్ ధర 53 వేల డాలర్లకు చేరుకుంది. ఫిబ్రవరి నుంచి ఇదే కనిష్ఠ స్థాయి. భారత్, తైవాన్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, హాంకాంగ్, షాంఘై అన్ని స్టాక్ మార్కెట్లు నష్టాలను నమోదు చేశాయి.

స్టాక్ మార్కెట్లు భారీగా నష్టపోతుండటంతో డాలర్ మారకంలో దేశీయ కరెన్సీ రూపాయి విలువ కూడా జీవన కాల కనిష్ఠ స్థాయిలకు పడిపోయింది. డాలర్ మారకంలో రూపాయి విలువ శుక్రవారం రూ. 83.75గా ఉంటే.. సోమవారం రూ. 83.85 వద్ద ట్రేడైంది. ఇదే సమయంలో బ్యాంకు ఆఫ్ జపాన్ వడ్డీ రేట్లను పెంచడంతో అమెరికా డాలర్‌తో పోలిస్తే యెన్ బలపడింది. విదేశీ ఇన్వెస్టర్లకు టోక్యో స్టాక్స్ మరింత ఖరీదైనవిగా మారాయి. గ్లోబల్ మార్కెట్ల పతనం, అమెరికాలో మాంద్యం భయాలు, జియోపాలిటిక్స్ కారణంగా రూపాయి విలువ పడిపోయిందని విశ్లేషకులు చెప్పినట్లు వార్తా సంస్థ ఏఎన్ఐ పేర్కొంది. అమెరికాలో మాంద్యం భయాలతో భారత్, ఎమర్జింగ్ మార్కెట్ల నుంచి పెద్ద ఎత్తున నిధులు తరలిపోతున్నాయని విశ్లేషకులు చెప్పారు. జులై జాబ్స్ డేటా అంచనాల కంటే తగ్గడంతో అమెరికా సెంట్రల్ బ్యాంకు ఫెడరల్ రిజర్వు వడ్డీ రేట్లకు కోత పెడుతుందని మార్కెట్ వర్గాలు అంచనావేస్తున్నాయి. వాస్తవానికి ఇటీవల బలహీనమైన ఆర్థిక డేటా మధ్య అమెరికాతో పాటు ప్రపంచవ్యాప్తంగా అన్ని ప్రధాన మార్కెట్లలో అమ్మకాల ఒత్తిడి కొనసాగుతోంది. దీనికి తోడు అమెరికా రానున్న కాలంలో మానిటరీ పాలసీ కింద వడ్డీ రేట్లను వేగంగా సెప్టెంబర్ నుంచి తగ్గిస్తుందనే ఊహాగానాలు ఈ పరిస్థితులకు దారి తీశాయి. అమెరికాలో జూన్ డేటా ప్రకారం ఊహించిన స్థాయిలో ఉద్యోగాల కల్పన కూడా జరగలేదని డేటా వెల్లడించింది. అయితే సెప్టెంబర్ 17-18 మధ్య జరగనున్న సమావేశంలో అర శాతం వడ్డీ రేట్లను ఫెడ్ తగ్గించవచ్చును అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే గోల్డ్ మాన్ సాచ్స్, సిటీ గ్రూప్, జేపీ మోర్గన్ చేజ్ వంటి ప్రముఖ సంస్థలు సైతం సెప్టెంబర్, డిసెంబర్ సమావేశాల్లో వడ్డీ రేట్ల తగ్గింపు ప్రకటన ఉండొచ్చని ఇప్పటికే సూచిస్తున్నాయి. ఏఖ మోర్గాన్ కూడా ఫెడ్ తదుపరి షెడ్యూల్ సమావేశానికి ముందు ఆఫ్-సైకిల్ రేటు తగ్గింపుకు బలమైన అవకాశాన్ని సూచించింది. గ్లోబల్ మార్కెట్లు ఫెడ్ జాగ్రత్త వైఖరికి ప్రతికూలంగా ప్రతిస్పందించాయి. జపాన్ నిక్కీ ఇండెక్స్ సోమవారం 14 శాతానికి పైగా పడిపోయింది. బ్యాంక్ ఆఫ్ జపాన్ బిగుతును కొనసాగిస్తుందనే అంచనాలతో యెన్ ఒక శాతం కంటే ఎక్కువ ర్యాలీ చేసింది. జూ ఫ్యూచర్స్ పడిపోయాయి. ాడఖ 500 ఫ్యూచర్స్ 2.64 శాతం తగ్గగా, నాస్డాక్ ఫ్యూచర్స్ దాదాపు 5 శాతం తగ్గాయి. చాలా మంది ఈ సారి షెడ్యూల్ మీటింగ్ ముందే ఫెడ్ రేట్ల తగ్గింపుకు వెళ్లొచ్చని బెట్ వేస్తుండగా, బలమైన కారణాలు లేకుండా ఇకపై రేట్లతగ్గింపులను ఆపలేదని నిపుణులు ఊహిస్తున్నారు. ఇదే క్రమంలో వడ్డీ రేట్లను రెండు దశాబ్దాల గరిష్ఠ స్థాయిలో ఉంచాలన్న ఫెడ్ నిర్ణయం వల్ల ఆర్థిక వ్యవస్థ మరింత మందగించే ప్రమాదం ఉందన్న ఆందోళనలు కూడా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో గోల్డ్‌మన్ సాచ్స్ ఆర్థికవేత్తలు వచ్చే ఏడాది అమెరికా మాంద్యం సంభావ్యతను 15 శాతం నుంచి 25 శాతానికి పెంచారు. అయితే తిరోగమనానికి భయపడకుండా ఉండటానికి అనేక కారణాలు ఉన్నాయని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా చెడు వార్తల కారణంగా బేర్స్ రంగంలోకి దిగటంతో గ్లోబల్ మార్కెట్లు కుదేలవుతున్నాయని స్వస్తిక ఇన్వెస్ట్‌మార్ట్ రీసెర్చ్ హెడ్ సంతోష్ మీనా పేర్కొన్నారు.

# దేశ భక్తి మార్గంలో దేశ ప్రజలు

- అందరు ముందుకు సాగాలన్నదే హర్ గర్ తిరంగా దృఢ సంకల్పం



**తెలంగాణా క్యాపిటల్ న్యూస్ ఇల్లంతకుంట:** మండల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి మండల కన్వీనర్ దేశెట్టి శ్రీనివాస్ అధ్యక్షతన హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమం సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి బిజెపి జిల్లా కార్యదర్శి గజభింకర్ చందు ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ తలపెట్టిన హర్ గర్ తిరంగా కార్యక్రమం ద్వార దేశ భక్తి మార్గంలో దేశ ప్రజలు అందరు ముందుకు సాగాలని దృఢ సంకల్పం తో ఇట్టి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. బిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బిజెపి నాయకులు కార్యకర్తలు హర్ గర్ తిరంగా కార్యక్రమం లో ఉత్సహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని రాష్ట్రశాఖ ఇచ్చిన కార్యాచరణ ప్రకారం ఈ నెల 10 వ తేదీన దేశ నాయకుల విగ్రహాల పరిసర ప్రాంతంలో స్వచ్చ భారత్ కార్యక్రమం, 11వ తేదీన యువ మోర్చ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ, 12వ తేదీన మహిళ మోర్చ ఆధ్వర్యంలో స్కూటీ ర్యాలీ, 13 & 14వ తేదీల్లో ప్రతి ఇంటి పై జెండా ఎగరవెయ్యడం కార్యక్రమలను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యవర్గ సభ్యురాలు కొలనూర్ ముత్తాక్క, మండల ప్రధాన కార్యదర్శి పున్ని సంపత్, చేనేత సెల్ జిల్లా కన్వీనర్ తడక విజయ్ కుమార్ ,నాగసముద్రాల సంతోష్, మ్యాకల మల్లేశం, బత్తిని సాయగౌడ్, మధుసూదన్ రెడ్డి, అమ్ముల అశోక్, బుట్టి మోహన్, ఓరం భార్గవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి-ప్రాణ దాతలు అవండి

- మోతె రాజిరెడ్డి టిఎన్ఎస్ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు

- 27వ సారి రక్తదానం చేసిన మోతె రాజిరెడ్డి




**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ సిరిసిల్ల:** రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వాసుపత్రిలో బద్దీపడిగే మానస, సముద్రలింగపూర్ నివాసి అనే మహిళకు అత్యవసరంగా ఏ పాజిటివ్ రక్తం అవసరం ఉన్నదని తెలియగానే టిఎన్ఎస్ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు మోతె రాజిరెడ్డి రక్తదానం చేశారు దీనితో ఇప్పటివరకు 27 మందికి రక్తదానం చేసి వారి ప్రాణాలను కాపాదరు . ఈ సందర్భంగా మోతె రాజిరెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి వారి ప్రాణాలను కాపాడటానికి యువత ముందుకు రావాలని ఆరోగ్యంగా ఉన్న ప్రతి వ్యక్తి మూడు నెలలకొకసారి రక్తాన్ని ఇవ్వొచ్చన్నారు. తలసేమియా చిన్నారులకు రక్త నిల్వలు లేక ఎంతో మంది చిన్నారులు చనిపోతున్నారు. యువతలో మార్పు వచ్చి రక్తదానం చేయడానికి ముందుకు రావాలని ఆయన కోరారు. ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరే మల్లేశం, తుమ్మనపెల్లి శ్రీనివాస్, బ్లడ్ బ్యాంక్ ఇంచార్జి రవి ఉన్నారు.

# రైతు శ్రేయస్సే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- మార్కెట్ యార్డులో అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి

- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ఆగస్టు 9:**
అన్నదాతల శ్రేయస్సు కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అన్నదాతల అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శుక్రవారం వనపర్తి నూతన మార్కెట్ యార్డ్ లో అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మార్కెట్ యార్డ్ కమిటీ ప్రత్యేక సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా మాట్లాడారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్కెట్ యార్డుకు వచ్చే అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలన్నారూ మార్కెట్ యార్డ్ ఆదాయ, వ్యయా లపై ఆయన అధికారులతో చర్చించి పూర్తి వివరాలను తెలుసుకున్నారు గేట్ ఎంట్రీ మార్కెట్ యార్డులో ఉద్యోగస్తుల వివరాలు ప్రతినిత్యం మార్కెట్ యార్డుకు వచ్చే దాన్యం వివరాలు రైతుల విశ్రాంతి కోసం ఏర్పాటు చేసే విశ్రాంతి గదుల సదుపాయాల వివరాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ యార్డ్ ఏర్పాటుకు సేకరించిన భూ సంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు అందుకు సంబంధించిన ఫైల్ను వెంటనే తీసుకురావాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, వనపర్తి పట్టణ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, అధికారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నీరజ్ చోప్రా రాబోయే తరాలకు స్ఫూర్తి

- చోప్రాను చూసి దేశం గర్విస్తుంది

- భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించాలి

- మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎడ్మ శ్రీను యాదవ్

**అచ్చంపేట:** పారిస్ వేదికగా జరుగుతున్న 33వ ఒలంపిక్స్ లో భారత స్టార్ అథ్లెట్ నీరజ్ చోప్రా జావెలిన్ త్రో విభాగంలో 89.45 మీటర్ల దూరం బల్లాన్ని విసిరి విజేతగా నిలిచి కాంస్య పథకం సాధించడం యావత్తు దేశానికి గర్వకారణం అని నాగర్ కర్నూల్ జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎడ్మ శ్రీను యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ (టోక్యో)2020,(ప్యారిస్)2024 సంవత్సరాలలో వరుసగా రెండు ఒలంపిక్స్ లో బంగారు,కాంస్య పథకాలు సాధించిన నీరజ్ చోప్రా భవిష్యత్ భారత అథ్లెట్లకు ప్రేరణగా నిలిచారని ఆయన పేర్కొన్నారు. ఒలంపిక్ విజేత చోప్రాను ఆదర్శంగా తీసుకొని దేశ క్రీడాకారులు భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఒలంపిక్స్ లో విజేతగా నిలిచి కాంస్య పథకం సాధించడం పట్ల అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# చొక్కారావు పల్లె గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ గన్నేరువరం:** చొక్కరావు పల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల లో మధ్యాహ్న భోజనం గురువారం ఎంఈవో మధుసూదనాచారి, ప్రారంభించడం జరిగింది. అనంతరం విద్యార్థులకు ఏకరూప దుస్తులు కూడా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు ఉపేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ఎంసీ కంపెనీ ఆధ్వర్యంలో వరి పొలంలో క్షేత్ర ప్రదర్శన

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ కరీంనగర్:** మండలంలోని ముంజంపెల్లి గ్రామ శివారులో కాసం రాజిరెడ్డి వరి పొలంలో శుక్రవారం ఎఫ్ ఎం సీ కంపని ఆధ్వర్యంలో కరీంనగర్, పరిసర ప్రాంత డీలర్ లకు వయోబెల్ కలుపు మందు పై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. వరి పొలంలో వచ్చే కాండం తొలుచు పురుగు పైన కొత్తగా వస్తున్న రోసోనేక్స్ పురుగు మందు వేసే పద్దతిని క్షేత్ర ప్రదర్శన ద్వార వివరించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఫెసిలిటేటర్ జే. రామచందర్ రావు, మమత రెడ్డి, ఎఫ్ ఎం సీ డిస్ట్రిబ్యూటర్ శ్రీ రామ ఫర్టిలైజర్ ప్రొప్రైటర్ జగన్, ఆర్బీఎం శ్రీనివాస్ రెడ్డి, ఏ ఎం ఎం మని చందర్, టీఎమ్ నరేష్ సీఐఎన్ఓ సాయి కుమార్ ఏండిఓలు కే.క్రాంతి,వంశీ, రాకేష్,రామ్ము డీలర్లు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో యువ రైతు ఆత్మహత్య

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ కోనరావుపేట:** కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన గొట్టె రాజయ్య రెండవ కుమారుడు గొట్టె మహేష్ అనే యువరైతు అప్పుల బాధతో శుక్రవారం రోజున ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వారికి గల్ఫ్ అప్పులు కూడా తీరక ఉన్న కొద్ది పాటి 10 గుంటల వ్యవసాయ భూమిలో వ్యవసాయం చేసుకుంటూ బతుకుతున్నారు. ఈ వ్యవసాయతో అప్పులు తిరవని కరీంనగర్లో కూలి పని చేయడానికి వెళ్లి కరీంనగర్లో పని దొరకక గురువారం రోజున ఇంటికి వచ్చి కొనరావుపేటకు ఆత్మ హత్య చేసుకున్నాడు. గత ప్రభుత్వం మారి ఇప్పుడు వచ్చిన ప్రభుత్వము యువతకు ఉపాధి కల్పించకపోవడం వల్ల ఇలాంటి యువకులు ఎంతోమంది మరణిస్తున్నారని, వీరి కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి కుటుంబాన్ని ఆదుకోవాలని కోనరావుపేట బీజేపీ మండల అధ్యక్షుడు గొట్టె రాంచంద్రం ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో కోరారు.

# అడవి శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం




**(కొల్లాపూర్:** నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ లో తెలంగాణ ప్రభుత్వ అటవీశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లా బాలుర గాంధీ స్మారక ఉన్నత పాఠశాల విద్యార్థులచే పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అటవీశాఖ రేంజర్ చంద్రశేఖర్. పట్టణంలో పలు వీధిలాగుండా ర్యాలీ నిర్వహించి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం విశిష్టత గురించి విద్యార్థులు చెట్లను పెంచాలి, అలాగే ప్రగతిని కాపాడాలని నినాదాలు చేస్తూ ర్యాలీ చెప్పట్టారు. ఈ సందర్భంగా అటవీశాఖ రేంజర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, భవిష్యత్ తరాలకు మనం స్వచ్ఛమైన వాతావరణం కల్పించాలంటే ప్రతి ఒక్కరు కూడా విదిగా చెట్లను పెంచాలి. అడవులను సంరక్షించాలి తద్వారా మనం భవిష్యత్తు తరాలకు జీవించడానికి స్వచ్ఛమైన వాతావరణం ఇవ్వగలుగుతాం అన్నారు. అనంతరం గాంధీ స్మారక ఉన్నత పాఠశాలలో ఆవరణంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో కలసి మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు కూడా అడుగుల పట్ల సామాన్య బాధితులతో ప్రవర్తించే అడవులను కాపాడినప్పుడే స్వచ్ఛమైన వాతావరణం దొరుకుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ ముజీబ్ ఘోరీ శివ బయన్న, జయరాజ్, మంజుల, శ్రీను, నీలేష్, కిరణ్, లక్ష్మయ్య, నవీన్ అటవీ అధికారులు, ప్రధాన ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 20 ఏళ్ల సాగునీటి కల సాకారం!

# 15న ఆ ప్రాజెక్ట్ కు ప్రారంభోత్సవం

ఖమ్మం : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిపాదించిన సీతారామ ప్రాజెక్టు ఎట్టకేలకు ప్రారంభానికి సిద్ధం కావడంతో రైతుల్లో ఆనందం నెలకొంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది లక్షల ఎకరాలకు గోదావరి జలాలు అందించే ఈ ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి ఈ నెల 15న జాతికి అంకితం చేయనున్నారు. సుమారు 20ఏళ్లుగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన కృషి ఫలితంగా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుందని జిల్లా రైతులు చెబుతున్నారు. రూ.13,500 కోట్ల అంచనాలతో ప్రాజెక్టు పనులు చేపట్టగా, ఇప్పటివరకు రూ.7500 కోట్లను కేటాయించి ఖర్చు చేశారు. ఇటీవల రాష్ట్ర బడ్జెట్‌లో ప్రభుత్వం మరో రూ.1100కోట్లను కేటాయించడంతో పనులు వేగంగా కొనసాగుతున్నాయి.

**ఎన్నో మలుపులు**

ఎన్నో మలుపులు తిరిగిన తర్వాత సీతారామ ప్రాజెక్టు రూపుదిద్దుకుంది. ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం హయాంలో దుమ్ముగూడెం ప్రాజెక్టుకు ప్రతిపాదనలు చేశారు. 2004లో తెలుగుదేశం దిగిపోయి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. దుమ్ముగూడెం ప్రాజెక్టును రెండు విభాగాలుగా చేసి, మొదట భాగానికి రూ.2వేల కోట్లతో ప్రతిపాదనలు తయారు చేశారు. రెండోది రూ.3,600 కోట్లతో ప్రతిపాదనలు చేశారు. రాజీవ్, ఇందిరా సాగర్ పేర్లతో దుమ్ముగూడెం, రుద్రంకోట వద్ద ఎత్తిపోతల పథకాల ఏర్పాటుకు ప్రతిపాదించారు. సుమారు నాలుగు లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే విధంగా రూ.3,600 కోట్లతో ప్రతిపాదనలు చేసి సుమారు రూ. రెండు వేల కోట్లు ఖర్చుపెట్టి మోటార్లు, పైపులు కొనుగోలు చేసి పనులు కూడా చేపట్టారు. 1800 క్యూసెక్కుల నీటిని వినియోగించే లక్ష్యంతో రాజీవ్, ఇందిరాసాగర్‌లను ప్రతిపాదించారు.

**రాష్ట్ర విభజన తర్వాత...**

రాష్ట్ర విభజన తర్వాత రుద్రంకోట వద్ద ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేసే ప్రాంతం ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలోకి చేరింది. దీంతో చింతలపూడి ప్రాంతానికి ఆయకట్టు ఏర్పాటు చేయగా, మొత్తం ఆయకట్టులో 70 వేల ఎకరాలు ఆంధ్ర పరిధిలో ఉంది. ఆ తర్వాత టీఆర్ఎస్ అధికారంలోకి రాగా అప్పటి మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు వినతి మేరకు దుమ్ముగూడెం ప్రాజెక్టు డిజైన్ మార్పు చేయించారు అప్పటి సీఎం కేసీఆర్. ఈ డిజైన్ మార్పుతో ఉమ్మడి ఖమ్మం జిల్లాతోపాటు మహబూబాబాద్ జిల్లా కూడా కలుపుకుని మొత్తం పది లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించారు. రూ.15 వేల కోట్లతో ప్రతిపాదించిన ఈ ప్రాజెక్టుకు సీతారామ ఎత్తిపోతల పథకం అని నామకరణం చేశారు. దీనిలో భాగంగా సుమారు రూ.7500 కోట్లు ఖర్చుపెట్టి ప్రధాన కాలువతో పాటు మూడు భారీ లిఫ్టులు ఏర్పాటు చేశారు. సత్తుపల్లి సమీపంలో యాతాలకుంట వద్ద టన్నెల్ నిర్మాణం కూడా ప్రారంభించారు. సుమారు 9 వేల క్యూసెక్కులు నీటి సరఫరా అయ్యేలా కాలువలు నిర్మించారు.

**సీతమ్మ సాగర్...**

సీతారామ ప్రాజెక్టుకు అనుసంధానంగా దుమ్ముగూడెం వద్ద 36 టీఎంసీల నీరు నిల్వ ఉండేలా సీతమ్మ సాగర్‌ను ప్రభుత్వం నిర్మించింది. సుమారు రూ.3,121 కోట్లతో తలపెట్టిన సీతమ్మ సాగర్‌కు రూ.1,500 కోట్లతో 67 శాతం పనులు పూర్తయ్యాయి. సీతమ్మ సాగర్ వద్ద 280 మెగా వాట్ల హైడల్ విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన పనులకు టెండర్లు పిలవాల్సి ఉంది.

## హైదరాబాద్‌లో ఆమ్‌జెన్ కొత్త...

# రీసెర్చ్ సెంటర్



**కాలిఫోర్నియా:** ప్రపంచంలోని అతిపెద్ద బయో టెక్నాలజీ కంపెనీల్లో ఒకటైన ప్రఖ్యాత ఆమ్‌జెన్ తెలంగాణలో కార్యకలాపాలను విస్తరించనుంది. హైదరాబాద్‌లో కొత్తగా రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ విభాగం ప్రారంభించనున్నట్లు కంపెనీ ప్రకటించింది. అమెరికా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , ఉన్నతాధికారుల బృందం శాన్ ఫ్రాన్సిస్కోలోని ఆమ్‌జెన్ ఆర్ అండ్ డీ కేంద్రంలో ఆ కంపెనీ ఎండీ డాక్టర్ డేవిడ్ రీస్, నేషనల్ ఎగ్జిక్యూటివ్ సోమ్ చటోపాధ్యాయతో సమావేశమై ఈ మేరకు ఒప్పందం చేసుకున్నారు. ఆమ్‌జెన్ కొత్త రీసెర్చ్ సెంటర్ ను హైదరాబాద్ హైటెక్ సిటీలో ఆరు అంతస్తుల భవనంలో ఏర్పాటు చేయనున్నారు. దాదాపు 3 వేల మందికి ఇక్కడ ఉద్యోగాలు లభిస్తాయి. ఈ ఏడాది చివరి త్రైమాసికం నుంచే కంపెనీ తమ కార్యకలాపాలు ప్రారంభించనుంది. అంతకుముందు ఆమ్‌జెన్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచంలో పేరొందిన బయోటెక్ సంస్థ హైదరాబాద్‌ను తమ కంపెనీ అభివృద్ధి కేంద్రంగా ఎంచుకోవటం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ ఒప్పందం ద్వారా బయో టెక్నాలజీ రంగంలో హైదరాబాద్ ప్రాధాన్యం మరింత పెరుగుతుందన్నారు. ప్రపంచ స్థాయి సాంకేతికతతో రోగులకు సేవ చేయాలని కంపెనీ ఎంచుకున్న లక్ష్యం ఎంతో స్ఫూర్తిదాయకమైనదని సీఎం పేర్కొన్నారు. బయో టెక్నాలజీ రంగంలో గడిచిన 40 ఏళ్లుగా తాము అగ్రగామి సంస్థగా కొనసాగుతున్నామని ఆమ్‌జెన్ సంస్థ ఎండీ డాక్టర్ రీస్ అన్నారు. డేటా సైన్స్, అర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ కలయికతో కొత్త ఆవిష్కరణలతో మరిన్ని సేవలు అందించాలనే హైదరాబాద్ లో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయబోతున్నామని, బయోటెక్ రంగంలో ఇదొక అద్భుతమైన మైలురాయిగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఆమ్‌జెన్ ఇండియా తన కొత్త రీసెర్చ్ సెంటర్ ఏర్పాటుకు హైదరాబాద్ ను కేంద్రంగా ఎంచుకోవటం ఆనందంగా ఉందని, దీని ద్వారా ప్రపంచ స్థాయిలో లైఫ్ సైన్సెస్ రంగానికి పూర్తి అనువైన ప్రాంతం హైదరాబాదే అని మరోసారి రుజువైందని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కంపెనీ విస్తరణకు ప్రభుత్వం సహకరిస్తుందని మంత్రి భరోసా ఇచ్చారు. ఆమ్ జెన్ కంపెనీ ప్రపంచవ్యాప్తంగా వంద దేశాల్లో విస్తరించి ఉంది. దాదాపు 27 వేల మంది ఉద్యోగులున్నారు.

# సుంకిశాల విషయంలో కేటీఆర్ బాధ్యత తీసుకోవాలి



ఢిల్లీ: మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు 2021లో సుంకిశాల దగ్గర ఫౌండేషన్ వేశారని కాంగ్రెస్ ఎంపీ మల్లురవి తెలిపారు. మేఘ ఇంజినీరింగ్ వర్క్స్‌కి నిర్మాణ పనులు దక్కాయని చెప్పారు. సుంకిశాలకు కర్త, కర్మ, క్రియా మొత్తం కేటీఆరే బాధ్యత అని స్పష్టం చేశారు. సుంకిశాలలో జరిగిన నష్టాన్ని ఆ కాంట్రాక్టర్‌తోనే భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. పైసా కూడా వృథా ఖర్చు చేయరాదని తమ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. శుక్రవారం నాడు ఢిల్లీ వేదికగా మల్లు రవి మీడియాతో మాట్లాడుతూ... 2021లో పనులు ప్రారంభించి, 2023కి పనులు పూర్తి చేశారని.. కొంతమేర శాతం పనులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలోనే టెండర్లు, పనులు, నిర్మాణ వ్యయం పెంపు వంటి అంశాలు అన్ని జరిగాయని గుర్తుచేశారు. రూ.1400 కోట్లతో మొదలుపెట్టి రూ. 2వేల కోట్లకు పెంచింది కేసీఆర్ ప్రభుత్వమేనని ఎంపీ మల్లురవి తేల్చిచెప్పారు.

ఇటీవల కురిసిన వర్షాలకు వరద నీరు భారీగా చేరి వాల్ కూలిపోయిందని అన్నారు. నాసిరకంగా ప్రాజెక్టులు కట్టడం వల్ల తెలంగాణకు నష్టం జరిగిందని చెప్పారు. కేటీఆర్ ఇష్టారీతిన తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలో ఏం చేసిన అడిగేవారు లేరన్నట్లుగా వ్యవహరించిన కేటీఆర్ సుంకిశాల దగ్గర పనులు మొదలుపెట్టారని చెప్పారు. కాళేశ్వరం కేసీఆర్, సుంకిశాల విషయంలో కేటీఆర్ బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేటీఆర్ మాటలు రాజకీయాల్లో విలువ లేకుండా చేస్తున్నాయని అన్నారు. పెట్టుబడుల ఆకర్షణ కోసం పదేళ్లలో మాజీ సీఎం కేసీఆర్ ఎందుకు విదేశాలకు వెళ్లలేదని ప్రశ్నించారు. కేటీఆర్ మీద నమ్మకం లేకే దావోస్ నుంచి పెట్టుబడులు రాలేదని విమర్శించారు. కేసీఆర్ వెళ్లలేదు కాబట్టే పెట్టుబడిదారులకు నమ్మకం కలగలేదని ఎంపీ మల్లురవి స్పష్టం చేశారు. పెట్టుబడిదారులకు నమ్మకం కలిగించేందుకే సీఎం రేవంత్ రెడ్డి, సీఎంతోపాటు మంత్రి, అధికారులు అందరూ అమెరికా వెళ్లారని స్పష్టం చేశారు. కానీ బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్ రావులు అవాకులు చెవాకులు మాట్లాడటం విస్మయాన్ని కలిగిస్తుందన్నారు. రేవంత్ రెడ్డి సీఎం కాకముందు నుంచే అమెరికాలో ఉన్నారని.. చాలా ప్రాజెక్టుల్లో భాగం అయ్యారని గుర్తుచేశారు. నిర్ణిత సమయంలో ప్రాజెక్టులు ప్రారంభం కాకపోతే అప్పుడు అడగాలి, కానీ బీఆర్ఎస్ నేతలు వ్యక్తిగతంగా అప్రదిష్టపాలు చేయాలని చేస్తున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ వ్యవహరించడం లేదని ఎంపీ మల్లు రవి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నేతలు బీజేపీతో కుమ్మక్కై గులాబీ పార్టీ ఓట్లను బీజేపీకి ఓట్లు వేయించారని ఆరోపించారు. 8 మంది బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థుల డిపాజిట్లు పోయాయని గుర్తుచేశారు. కేసీఆర్ పార్టీకి నష్టం వచ్చిన కమలం పార్టీని బతికించేలా పనిచేయలేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌ను దెబ్బతీసేందుకే బీజేపీతో కలిసి పనిచేశారని విమర్శించారు. నిర్మాణాత్మక ప్రతిపక్ష పార్టీగా గులాబీ నేతలు వ్యవహరించడం లేదని, తిట్టడం, బద్నాం చేయడంతోనే కేసీఆర్ పార్టీ నేతలు సరిపెట్టుకుంటున్నారని మండిపడ్డారు.

# జెపిసికి వక్ఫ్ బోర్డు బిల్లు



న్యూఢిల్లీ: దేశంలో వక్ఫ్ చట్టాల సవరణలకు సంబంధించిన కీలక బిల్లును కేంద్ర ప్రభుత్వం గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. కేంద్ర మైనార్టీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజూ వక్ఫ్ (సవరణల ) బిల్లును, దీనితో పాటు ముసల్మాన్ వక్ఫ్ (ఉపసంహరణ ) బిల్లు 2024ను సభ ముందుంచారు. వక్ఫ్ బిల్లులోని ఉద్దేశాలపై ప్రతిపక్ష పార్టీల నుంచి అభ్యంతరాలు వ్యక్తం కావడంతో దీనిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ స్క్రూటినికి పంపిస్తున్నట్లు మంత్రి సభకు తెలిపారు. వక్ఫ్‌చట్టం పరిధిలో ఇప్పుడు నిర్వహణలో ఉన్న పలు వక్ఫ్‌బోర్డుల్లోని అధికారిక నిర్వహణ క్రమాన్ని సరిదిద్దడం, పాలక మండలిలో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించడం వంటి కీలక ప్రతిపాదనలు ఈ బిల్లులో ఉన్నాయని వెల్లడి కావడంతో , ఇది ముందుగానే వివాదాస్పదం అయింది. ముస్లింల మతపరమైన వ్యవస్థలలో ప్రభుత్వ అనుచిత జోక్యం అవుతుందని ముస్లిం మతపెద్దలు, కొన్ని ప్రతిపక్ష పార్టీలూ విమర్శించాయి. బిల్లులోని అంశాలు తీవ్రస్థాయి పరిణామాలకే దారితీస్తాయని ఘాటైన హెచ్చరికలు కూడా వెలువడ్డాయి. అయితే ప్రభుత్వం ఏ మతపరమైన సంస్థల అంతర్గత వ్యవహారాల్లోనూ కలుగచేసుకోవడం లేదని,

చేసుకోబోదని బిల్లు సమర్పణ దశలో మంత్రి రిజిజూ స్పష్టం చేశారు. చట్టంలో వాస్తవిక అంశాలకు ఇంతకు ముందటి కాంగ్రెస్ ప్రభుత్వాలు సరైన విధంగా ప్రస్తావనలు తేకపోవడం వల్లనే ఇప్పుడు సవరణలు తీసుకువస్తున్నామని మంత్రి వివరణ ఇచ్చుకున్నారు. మంత్రి సభలో బిల్లు ప్రవేశపెట్టగానే కాంగ్రెస్ సారధ్యంలో ప్రతిపక్షాలు అన్ని కూడా నిరసన వ్యక్తం చేశాయి. దీనితో సభలో గందరగోళం చెలరేగింది. ఇప్పటి బిల్లు చట్టం అయితే రాష్ట్రాల వక్ఫ్‌బోర్డుల సంబంధిత పలు అంశాల ప్రక్షాళన జరుగుతుంది. ప్రత్యేకించి ఈ బోర్డుల పరిధిలో ఉ ండే ఆస్తులు, ఆక్రమణల తొలిగింపునకు , రిజిస్ట్రేషన్లకు సంబంధించిన వ్యవహారాలలో పలు రకాల సవరణలకు వీలేర్పడుతుంది. ఇది సక్రమమే అవుతుందని మంత్రి సమర్ధించారు. అయితే సవరణల వెనుక పలు రకాల దురుద్ధేశాలు ఉన్నాయని, మతపరమైన సంస్థలలో జోక్యానికి ఇది రాదారి అవుతుందని కాంగ్రెస్ ఇతర పార్టీలు మండిపడ్డాయి. ఈ దశలోనే కేంద్ర మంత్రి కలుగచేసుకుని ప్రతిపక్షాలకు అభ్యంతరాలు ఉన్నట్లు తెలుస్తున్నందున దీనిని పార్లమెంటరీ కమిటీకి పంపిస్తామని ప్రకటించారు.

**ముస్లింలను ప్రతిపక్షాలు పక్కదోవపట్టిస్తున్నాయి**

చట్టంలో కీలక సవరణలు అవసరం అని, అయితే ప్రతిపక్షాలు తమ అభ్యంతరాలతో ముస్లింలను పక్కదోవ పట్టిస్తున్నాయని హోం మంత్రి అమిత్ షా విమర్శించారు. ప్రస్తుత చట్టంలో పలు లోపాలు ఉన్నందున, నిజానికి వాస్తవికంగా ఈ చట్టంతో అసలు ఉద్ధేశాలు నెరవేరే సూచనలే లేవని తెలిపారు. వక్ఫ్‌చట్టం 1995లో అమలులోకి వచ్చిందని, దీనితో ఇంకా సంబంధిత ముసల్మాన్ వక్ఫ్ చట్టం 1923 ఎందుకు? అని , దీనికి కాలం చెల్లినట్లే అవుతుందని హోం మంత్రి తెలిపారు. ఏదో విధంగా తమ ప్రయోజనాలను నెరవేర్చుకోవడమే ప్రతిపక్షాల ఉద్ధేశం అందుకే ముస్లిం వర్గాల నుంచి వ్యతిరేకతను తీసుకువచ్చేందుకు యత్నిస్తున్నాయని విమర్శించారు. ఇప్పుడు వక్ఫ్‌చట్టానికి చేసే సవరణల క్రమంలో ఇకపై రాబోయే చట్టాన్ని సమీకృత వక్ఫ్ నిర్వహణ, సాధికారికత , సమర్థత , అభివృద్ధి చట్టం 1995గా పిలుస్తారు.

**రాజ్యాంగం, సమాఖ్యవాదంపై అటాక్**

**నిరసన తెలిపిన ప్రతిపక్షాలతో గందరగోళం**

మైనార్టీల మంత్రి బిల్లును తీసుకురావడంతో ప్రతిపక్షాలు దీనికి వ్యతిరేకంగా నోటీసుకు సిద్ధం అయ్యాయి. దేశంలోని రాజ్యాంగం, సమాఖ్యవాదంపై ఇది నేరుగా దాడికి ఉద్దేశించిందని ప్రతిపక్షాలు విమర్శించాయి. దీనిపై రిజిజూ వ్యతిరేకత తెలిపారు. ఇప్పటి వక్ఫ్‌చట్టం సవరణ కావాలని కోరింది ఇంతకు ముందటి జెపిసినే అని మంత్రి సభకు తెలిపారు. ఇప్పుడు ప్రతిపక్షాలు చేస్తున్నది కేవలం రాజకీయం అని విమర్శించారు.

# కేసీఆర్ ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో దోచుకుంది



**ఖమ్మం :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో దోచుకుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. శుక్రవారం నాడు ఏన్కూర్ వద్ద సీతారామ ప్రాజెక్ట్ కాలువల నిర్మాణ పనులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇరిగేషన్ కార్పొరేషన్ ఛైర్మన్ మువ్వ విజయబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... రీ డిజైన్ పేరుతో సీతారామ ప్రాజెక్టుకు రూ. 18వేల కోట్లతో కేసీఆర్ ప్రభుత్వం పనులు చేపట్టి రూ.8 వేల కోట్ల ప్రజల సొమ్మును కాజేసిందని విమర్శించారు. కాళేశ్వరం, ఇరిగేషన్‌లో ప్రజల సొమ్ము లూటీ చేశారని ఆరోపణలు చేశారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రాజెక్టులు అన్ని సాగులోకి తెచ్చి రైతులకు ఉపయోగపడాలని శరవేగంగా పనులు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సీతారామతో లక్షా 35 వేల ఎకరాలు వైరా, లంకా సాగర్ ప్రాజెక్ట్‌లు మైనర్ ఇరిగేషన్‌లో అనుసంధానం చేస్తున్నామని అన్నారు. ఈ నెల 15వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి సీతారామ ప్రాజెక్ట్‌ను ప్రారంభిస్తారని వెల్లడించారు. రాబోయే కొద్ది రోజుల్లో సీతారామ ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుకు అడ్డంకులు ఉన్నా అధిగమిస్తామని అన్నారు. లక్షా 75 వేల ఎకరాలు సాగులోకి మొదటి విడతలో తీసుకురాబోతున్నామని చెప్పారు. రైతుల రుణమాఫీ చేశామని తెలిపారు. రూ.లక్షా 50 వేల నుంచి 2లక్షల వరకు బ్యాంకులో రుణం ఉన్న అన్నదాతలకు మాఫీ చేస్తామని, రూ.31వేల కోట్లు రైతులకు ఇచ్చే పరిస్థితి లేదని.. అయినా రైతుల ప్రభుత్వం కాబట్టి రుణమాఫీ చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రూ. 2లక్షలకు పైగా రుణాలు దాటిన రైతులు నగదు చెల్లించాలని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇస్తామని అన్నారు. మొదటి విడతగా 4లక్షల ఇళ్లు అందజేస్తామని ప్రకటించారు. కేసీఆర్ ప్రభుత్వంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లు అసంపూర్తిగా ఉన్నాయని చెప్పారు. నిరుపయోగంగా ఉన్న ఇళ్లను పూర్తి చేస్తామని అన్నారు. తెల్ల రేషన్ కార్డుల కోసం పేదలు ఎదురు చూస్తున్నారన్నారు. హెల్త్ కార్డు... తెల్లరేషన్ కార్డులు త్వరలోనే ఇస్తామని ప్రకటించారు. ధరణీ అనే భూతంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని దానికి మోక్షం కల్పిస్తామని తెలిపారు. అద్భుతమైన రెవెన్యూ చట్టం తీసుకుని రాబోతున్నామని స్పష్టం చేశారు. 80 వేలు పుస్తకాలు చదివిన దొరవారు సూచనలు చేస్తే పరిశీలించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యం ప్రతి ఒక్కరి కలను నెరవేరుస్తుందని ఉద్ఘాటించారు. ప్రభుత్వ భూమి, నిధులు దుర్వినియోగం కాకుండా కాపాడతామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# స్టీల్ పరిశ్రమను సందర్శించిన మంత్రి టీజీ భరత్



కర్నూలు బ్యూరో : ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్, జయరాజ్ ఇస్పత్ స్టీల్ ఫ్యాక్టరీని శుక్రవారం రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ సందర్శించారు. ఆయన వెంట పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జయరాజ్ ఇస్పత్ స్టీల్ ఫ్యాక్టరీ ఎండి కొయాంక, కర్నూల్ ఆర్డీవో శేషిరెడ్డి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సోమశేఖర్ రెడ్డి, ఓర్వకల్లు తహసిల్దార్ వెంకటరమణలతో అనంతరం మంత్రి సమీక్ష నిర్వహించారు.